క్లుప్తంగా

బెస్ట్ అవైలబుల్ స్కీం ట్యూషన్ ఫీజు చెల్లించాలి

వేల్పూర్: బెస్ట్ అవైలబుల్ స్కీంలో భాగంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుకుంటున్న ఎస్సీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ట్యూషన్ ఫీజు వెంటనే విడుదల చేయాలని అంబేడ్కర్ యువ జన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సొడ జయ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ట్యూషన్ ఫీజు చెల్లించకపో వడంతో ప్రైవేటు విద్యాసంస్థలు తల్లిదండ్రు లకు ఫోన్ చేసి ఫీజు చెల్లించండి లేదా పిల్లల్ని తీసుకెళ్లండి అంటూ ఫోన్‌లు చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఆం దోళన చెందుతున్నారన్నారు. ఫీజు విడుదల కోసం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఇంత కుముందు అంబేడ్కర్ సంఘాలు, తల్లిదం డ్రులు ఆందోళన చేస్తే చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు చెల్లించకపోవడం శోచనీయమ న్నారు. ప్రభుత్వం వెంటనే ట్యూషన్ ఫీజు చెల్లించాలని, లేకుంటే భారీ ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.

నేడు పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

బాల్కొండ: మెండోరా మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వ హించబడుతుందని గౌడ సంఘ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని కోరారు.

ఓటు చోరీపై సంతకాల సేకరణ



రుద్రూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఓటు చోరీకి వ్యతిరే కంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ...రాష్ట్ర కాంగ్రెస్ ఆదేశాల మేరకు మండలంలో సంతకాల సేకరణ కార్యక్ర మాన్ని చేపడుతున్నామరు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నారోజి గంగారాం, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు తోట సంగయ్య, ఏఎంసీ డైరక్టర్ పార్వతి ప్రవీణ్, పత్తి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మానిక్‌బండార్‌లో నీటి ఇబ్బందులు



మాక్లూర్: మండలంలోని మానిక్‌బండార్‌లో 15 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ విషయమై సోమవారం సంబంధిత నిజామాబాద్ మున్సి పల్ కార్పొరేషన్ అధికారికి ఫోన్‌చేసిన స్పందిం చటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు స్పం దించి వెంటనే నీటి సరఫరా చేపట్టాలని గ్రామ స్తులు కోరుతున్నారు.

కార్మిక సంక్షేమ బోర్డును పరిరక్షించాలి



నిజామాబాద్ సిటీ : భవన నిర్మాణ కార్మికులకు చట్ట ప్రకారం ఇవ్వవలసిన 11 రకాల సంక్షేమ పథకాల అమలును నీరుగార్చేకుట్రలను తిప్పి కొట్టాలని, బోర్డు పరిరక్షణకు పోరాటాలు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని కోటగల్లి ఎన్ ఆర్‌భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని మండిపడ్డారు. అనేక సమరశీల పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు కాలరాయాలని చూస్తున్నాయని వీటిని ఐక్య కార్మిక ఉద్యమాల ద్వారా హక్కులను కాపాడుకోవాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశానికి మోహన్, నర్సింగ రావు, తాంపే రాజు, లింగం, మల్లేష్, అరుణ్, డానియల్, డి.రమేష్ పాల్గొన్నారు.

తరగతి గదులను నిర్మించాలి

బాన్సువాడ: పట్టణంలోని పాత వీక్లీ మార్కె ట్‌లో గల ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు అక్బర్ అన్నారు. ఈమేరకు వారు సోమవారం సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంట్రా క్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తరగతి గదుల నిర్మాణం పూర్తి కావడం లేదని, వెంటనే పనులు పూర్తి చేయాలని సూచించారు.

రైతులు మద్దతు ధరను పొందాలి

- రుద్రూర్ తహసీల్దార్ తారాబాయి
- పలు చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



రుద్రూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ తారాబాయి



పోతంగల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ గంగాధర్

రుద్రూర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్విని యోగం చేసుకోవాలని తహసీల్దార్ తారాబాయి అన్నారు. మండలంలోని రాయకూర్, రుద్రూర్ సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం తహ సీల్దార్ ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389, కామన్ ధాన్యానికి రూ. 2369 ధర చెల్లి స్తారని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేం ద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని రైతు లకు సూచించారు. కార్యక్రమంలో సహకార సీనియర్ ఆడిటర్ రియాజుద్దిన్, మండల వ్యవసా యాధికారి సాయికృష్ణ, ఏఈవో వెంకటేష్, విండో సీఈవోలు లక్ష్మణ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు. రుద్రూర్ విండో పరిధిలోని అక్బర్‌న గర్, అంబం (ఆర్), వర్ని మండలం తగిలేపల్లి గ్రామాల్లో కేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు సంఘ సీఈవో లక్ష్మణ్ వెల్లడించారు.

పోతంగల్ మండల కేంద్రంలో సోమవారం విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ గంగాధర్ ప్రారంభించారు. సంఘ ప్రత్యేకాధికారి, సహకార ఆడిటర్ రియాజుద్దిన్, మండల వ్యవసాయాధికా రిణి నిశిత, సిబ్బంది, పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో వ్యవ సాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ ప్రసాద్ ప్రారంభించారు. మాజీ చైర్మన్ రేగుంట దేవేందర్, ఏఓ రమ్యశ్రీ, ఏఈఓ కావ్య, సీఈఓ శం కర్, ఆర్ఐ శరత్, మాజీ డైరెక్టర్లు మహేందర్‌రెడ్డి, హరీష్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్: ఎడపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ దత్తాద్రి, సంఘ ప్రతినిధులు, సభ్యు లతో కలిసి ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ పోల మల్కా రెడ్డి,సీఈవో రాజారాం,పాలక వర్గ సభ్యులు చేపూర్ నగేష్ గౌడ్, బర్దిపూర్ ప్రవీణ్, ఉద్యోగులు ,సిబ్బంది ప్రభాకర్‌గౌడ్, బేగరి సాయి లు,జగన్,శ్రీనివాస్, అశోక్‌కుమార్, సురేష్, రైతులు పాల్గొన్నారు.

నవీపేట : మండలంలోని బినోల సొసైటీ పరి ధిలోని బినోల, నిజాంపూర్, నాళేశ్వర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్ర యించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్ర యించాలని ఈ సందర్భంగా సొసైటీ పర్సన్ ఇన్‌చా ర్జి రవీందర్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో రమేష్, రైతులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో .. ప్రారంభిస్తున్న తహసీల్దార్ ప్రసాద్



ఎడపల్లిలో .. ప్రారంభిస్తున్న తహసీల్దార్ దత్తాద్రి,పాల్గొన్న సంఘ ప్రతినిధులు



బినోలలో ప్రారంభిస్తున్న.. సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి రవీందర్

ఆరోగ్యంగా ఉంటేనే మానసిక ప్రశాంతత



సాలూరలో మాట్లాడుతున్న థామసయ్య

బోధన్ : సాలూర మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ అయ్యప్ప సేవా శాఖ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థుల మాన సిక ఆరోగ్యం అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆ క్లబ్ ప్రతినిధి థామసయ్య విద్యా ర్థుల నుద్దేశించి మాట్లాడారు. మంచి భవిష్యత్తు కోసం చదువు ముఖ్యమైన సాధనమని, చదువు కునే క్రమంలో ఒత్తిళ్లకు గురి కావద్దని సూచిం చారు. ఆరోగ్యంగా ఉంటేనే మానసిక ప్రశాంతత ఉంటుందని తెలిపారు. ఎంఈవో రాజీ మంజూష, ఇన్‌చార్జి హెచ్ఎం విజయ్‌కుమార్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఐ క్యాంప్ చైర్మన్ సూరబత్తుని శ్రీనివా స్‌రావు, ప్రతినిధి ఆదినారాయణ రెడ్డి, ఉపాధ్యా యులు సాయిలు, సంతోష్ యాదవ్, అరుణ్‌కు మార్, స్వామి, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి



కమ్మర్‌పల్లి : త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్ని కల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కమ్మర్‌పల్లి మండల బీజేపీ అధ్యక్షుడు బద్దం రమేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం కమ్మర్‌పల్లిలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచే సత్తా ఉన్నవారినే బరిలోకి దింపుతామ న్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలన్నారు. నాయకులు సోమ నరేష్, గంగాధర్, హన్మంతు పాల్గొన్నారు.

ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుచుకోవాలి



మాట్లాడుతున్న వినయ్ రెడ్డి

ఆర్మూర్ : ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసు కోవాలని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. పట్టణంలోని పీవీఆర్ భవన్‌లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీటీసీ స్థానాలకు ముగ్గురు చొప్పున పేర్ల జాబి తాను రూపొందించాలన్నారు. గెలిచే అవకాశం ఉన్న వారికే టికెట్ కేటాయింపులో ప్రాధాన్యత నిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ సాయిబా బా గౌడ్, మాక్లూర్, ఆలూర్, డొంకేశ్వర్, మండల పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్, ముక్కెర విజయ్, చిన్నారెడ్డి, భూమారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మారా చంద్రమోహన్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఇస్సపల్లి జీవన్, నాయకులు వెంకటరామి రెడ్డి, పండిత్ పవన్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, మాక్లూర్ సొసైటీ చైర్మన్ అశోక్, లిఫ్ట్ చైర్మన్ భోజ రెడ్డి, జితేందర్ రెడ్డి, మారుతి రెడ్డి, పీర్ సింగ్, మాక్లూర్ యూత్ అధ్యక్షులు వినోద్, గంగాధర్ గౌడ్, గంగారెడ్డి, సాయినాథ్ గౌడ్ , యాళ్ల సాయి రెడ్డి, చుక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన మాజీ సర్పంచ్



రెంజల్(బోధన్): మండలంలోని కళ్యాపూర్ మాజీ సర్పంచ్ మైని మోహన్ కాంగ్రెస్‌ను వదిలి సోమవారం బీజేపీలో చేరారు. హైదరాబాద్‌లోని ఎంపీ ధర్మపురి అర్వింద్ నివాసంలో మోహన్‌కు కం డువా కప్పి పార్టీలోకి అర్వింద్ ఆహ్వానించారు. ఆయనతో పాటు బోర్గాంకు చెందిన మోహన్‌రెడ్డి, కళ్యాపూర్‌కు చెందిన రమణలు ఉన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి, మండల ఎన్నికల ఇన్‌చార్జి కూరెళ్ల శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షుడు క్యాతం యోగేశ్, నాయకులు నాగరాజు, ప్రసాద్, గంగాదాసు, అనిల్ తదితరులున్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్కుల పంపిణీ

మోపాల్: మండలంలోని సిర్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజా మాబాద్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పాకాల నర్సింహారావు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని పాఠ శాల, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురా వాలని సూచించారు. క్లబ్ ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సత్యనారా యణ, క్లబ్ సభ్యులు గంజి రమేష్, గిరీష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐదు గ్రామాలకు డబుల్ రోడ్డు!



- తొండాకూర్ నుంచి నూత్‌పల్లి వరకు...
- ప్రతిపాదనలు రూపొందిస్తున్న ఆర్అండ్‌బీ అధికారులు

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలో పలు గ్రామాల కు త్వరలోనే డబుల్ రోడ్డు సౌకర్యం రానుంది. ఇరు కుగా మారిన తొండాకూర్ నుంచి ఇతర గ్రామా లకు వెళ్లే సింగిల్ రోడ్డును డబుల్ చేయనున్నారు. ప్రజల డిమాండ్ మేరకు చొరవ తీసుకున్న ప్రజాప్ర తినిధులు ఆర్అండ్‌బీ అధికారులతో సర్వే చేయిస్తు న్నారు. త్వరలోనే ప్రతిపాదనలు రూపొందించి ప్ర భుత్వానికి పంపనున్నారు. ఈ మేరకు అధికారులు కసరత్తును ప్రారంభించారు. తొండాకూర్ నుంచి ద త్తాపూర్, మారంపల్లి, నూత్‌పల్లి, గంగాసముందర్ గ్రామాల మీదుగా దాదాపు 9.4 కిలో మీటర్లు డబు ల్ రోడ్డు వేయాలని నిర్ణయించారు. ఇందుకు సు మారు రూ.18కోట్ల వరకు వ్యయం కానున్నట్లు అధి కారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతంపై ఐదు గ్రా మాలకు వెళ్లడానికి సింగిల్ రోడ్డే ఉంది. ఈరోడ్డు ఇ రుకుగా మారడంతో ఆర్టీసీ బస్సులు, లారీలు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బంది మారింది. ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. సమస్య ప్ర జాప్రతినిధుల దృష్టికి రావడంతో ప్రతిపాదనలు త యారు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూ చించారు. రోడ్డు మంజూరై పనులు ప్రారంభమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పనున్నాయి. త్వరలోనే సర్వే చేసి ప్రతిపాదనలు రూపొందిస్తామని ఆర్అం డ్‌బీ శాఖ ఏఈ రఘు 'సాక్షి'కి తెలిపారు.

రాకపోకలు సులువవుతాయి



తొండాకూర్ మీదుగా మి గతా నాలుగు గ్రామాలకు సింగిల్ రోడ్డు మాత్రమే ఉం ది. రోడ్డు ఇరుకుగా మారిం ది. సమస్యను గుర్తించి డ బుల్ రోడ్డు వేసేందుకు ఆర్ అండ్‌బీ అధికారులు ప్రతిపాదను తయారు చేయ డం సంతోషకరం. రాకపోకలు మరింత సులువు అవుతాయి.

– టి.ముత్యం, తొండాకూర్

ప్రమాదకరంగా గుంత



బాల్కొండ : బాల్కొండ మం డల కేంద్రంలో శివాజీ చౌక్ వద్ద పాత జాతీయ రహదారి 44 పై ప్రమాదకరంగా గుంత ప్రమాదక రంగా ఉంది. దీం తో వాహనదా రులు ప్రమాదా లకు గురవుతున్నారు. మండలంలోని బస్సాపూర్‌కు చెందిన గంగామణి ఆదివారం ఆమె భర్తతో కలిసి బైక్‌పై ఆస్పత్రికి వెళ్తుండగా గుంత వద్ద బైక్ పై నుంచి కింద పడింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమం గా ఉండటంతో సోమవారం హైదరాబాద్‌కు తరలించినట్లు కటుంబ సభ్యులు తెలిపారు. మరిన్ని ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి గుంత లను పూడ్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గెలుపు కోసం పని చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవీపేట : స్థానిక, సంస్థాగత ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం పని చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుద ర్శన్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికలలో గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచిం చారు. పార్టీ టికెట్ ఆశించి భంగపడిన నాయకు లకు పార్టీ అండగా ఉంటుందని నిరుత్సాహానికి గురి కావద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి చేకూర్చాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వ లోపాలను గ్రామీణ ప్రాంతాల్లో వివరించాలని సూచించారు. మరో పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండే విధంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నేత అద్దంకి ఉషాన్‌కు అంతిమ వీడ్కోలు



ఉషాన్ పార్థివ దేహం వద్ద నివాళులు అర్పిస్తున్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ డివిజన్ ప్రతినిధులు

బోధన్ : పట్టణ కేంద్రంలోని ఆజాంగంజ్ ప్రాంతా నికి చెందిన ఆర్టీసీ మాజీ కార్మిక సంఘ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ ప్రతినిధి అద్దంకి ఉషాన్ (70) అనారోగ్య సమస్యలతో ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం స్వగృహం వద్ద ఆయన పార్థివ దేహాన్ని బంధు,మి త్రులు, ఆర్టీసీ డిపో ఉద్యోగులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అసోసియేషన్ ప్రతినిధులు సందర్శిం చి ఘనంగా నివాళులర్పించి అంతిమ వీడ్కోలు పలికారు.. పట్టణ కేంద్రంలో బాన్సువాడ వెళ్లే రోడ్డు మార్గంలో గల విజయమేరి హైస్కూల్ సమీపంలో ఉన్న చర్చి ఆవరణలో గల శ్మశాన వాటికలో ఉషాన్ మృత దేహానికి అంతిమ సంస్కారాలు నిర్వహించా రు.తెలంగాణ ఆల్ పెన్సనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ రాంమోహన్‌రావు, మధుసూదన్‌రావు, జిల్లా, డివిజన్ ప్రతినిధులు హన్మాండ్లు, ఈవీ ల క్ష్మి నారాయణ, ప్రసాద్, రాజేశ్వర్, సిర్ప లింగం, కృ ష్ణారావు, ప్రకాశం, మదన్‌మోహన్,ఎమ్మార్పీఎస్ నాయకులు విద్యాసాగర్, అద్దంకి లింగయ్య, నాగురావు, న్యాయవాది కులకర్ణి దత్తాత్రిరావు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా గుంతలు పూడ్చిన యువకులు



గుంతలను పూడ్చివేస్తున్న యువకులు

మాక్లూర్ : మండలంలోని చిక్లి నుంచి బ్రిలియం ట్ పాఠశాల వరకు సుమారు 3 కిలోమీటర్ల పొడవున రోడ్డు పెద్ద గుంతలు పడి ప్రమాద కరంగా మారింది. దీంతో సోమవారం స్థానిక యువకులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో గుం తలను పూడ్చి సీసీ వేశారు. ఇటీవల ఈ గుంతల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నవీన్‌కుమార్, కారోబార్ పి సాయిలు, చిక్లి మాజీ ఎంపీటీసీ భోజన్న, షబ్బీర్, ఒరికే దేవేం దర్, రాజు, ఒడ్డె పెద్ద గంగారాం, చాకలి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు సహకరించాలి



వర్నిలో పొలంబాటలో పాల్గొన్న అధికారులు

వర్ని : విద్యుత్ వల్ల జరిగే ప్రమాదాల నివారణకు రైతులు, ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఏడీఈ తోట రాజశేఖర్ సూచించారు. సోమవారం వర్ని మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవ సాయ పొలాల వద్ద తెగిపడిన విద్యుత్ వైర్లను, ట్రాన్స్‌ఫార్మర్లను ముట్టుకోవద్దని, విద్యుత్ వైర్లకు దగ్గరగా భవనాల నిర్మాణం చేపట్టరాదని సూచిం చారు. గ్రామాల్లో, వ్యవసాయ పొలాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఏవైనా సమస్యలు ఉంటే సం బంధిత విద్యుత్ అధికారులకు సమాచారం అందిం చాలని వారు స్పందించనిచో 1912 టోల్ ఫ్రీ నంబ ర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమం లో సబ్ ఇంజినీర్ బాలకృష్ణ, సీనియర్ లైన్ ఇన్స్పె క్టర్ వేణుగోపాల్, లైన్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, రాజేం దర్, లైన్‌మన్ చిన్నబాబు, జేఎల్ఎం నరేష్, శివ లాల్ పాల్గొన్నారు.

శివాలయంలో భక్తుల పూజలు



శివాలయంలో అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులు రామాలయం, అయ్యప్ప ఆలయం, దుర్గామాత, హనుమాన్ ఆలయను సందర్శించారు. అనంతరం నందీశ్వర మహరాజ్ సమక్షంలో స్వామివారి ఉత్సవ విగ్ర హాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో సుమన్, పీసీ గంగారెడ్డి, మల్లయ్య, కొంత మంజుల, చరణ్‌రెడ్డి, జిమ్మిరవి, సిద్ధుల గుట్ట సేవ సమితి తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలో శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆల యంలో హిందూవాహిని పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. అన్నదాతగా రేణుక గణేష్ వ్యవహ రించారు. హిందూవాహిని సభ్యులు పాల్గొన్నారు.